# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

P.O. Box 80, KAKINADA-533 001

*Editor*
**J.C. CHOATE**

*Managing Editor*
**JOSHUA GOOTAM**

*Pleading for restoration of pure New Testament Christianity.*

సంచిక 1 | ఆగస్టు **1980** | సంపుటి 1

## విషయ సూచిక

1. సంపాదకీయము
2. దేవుని తట్టు తిరుగుట
3. దేవుని బిడ్డలు ధూమ్రపానము చేయవచ్చునా ?
4. క్రీస్తుసంఘమును గూర్చి ఈ దిగువ సంగతులను ఆలోచించుము.
5. ఇది నమ్మతగినది.
6. దేవుని మార్గములు ఖచ్చితమైనవి.
7. ప్రశాంత జీవితము.
8. స్వస్థపరచు కృపావరములు.

# సంపాదకీయము

## సత్యావాక్కు మాసపత్రిక — పరిచయము

'సత్యవాణి' రేడియో కార్యక్రమములు గత నాలుగు సంవత్సరముల నుండి రేడియో శ్రీలంకద్వారా ప్రసారము చేయబడు చున్న సంగతి మీారెరిగినదే. ప్రస్తుతము వారమునకు ఏడుసార్లు ఆ కార్యక్రమములు ప్రసారము చేయబడుచున్నవి. కాకినాడ వాస్తవ్యులు Bro. జాషువా గూటంగారు మొదటి నుండియు ఆ కార్యక్రమములలో ప్రసంగీకునిగా యున్నారు. ఆయన తెలుగు ప్రజల మధ్య సువార్తను వెదజల్లుటకు సల్పిన కృషి అంతటికిని ప్రస్తుతము ఆయన చేయుచున్న కృషి అంతటికిని మేము కృతజ్ఞులము.

రేడియోలో విన్పించబడిన ప్రసంగములు ముద్రింపబడి పుస్తకముల రూపమున తయారు చేయబడినవి. అవి ఇప్పటికి 19 సంపుటిలయినవి. అవి రేడియో శ్రోతలకు, బైబిలును చదువ నాసక్తి గల వారికి అందజేయ బడుచున్నవి. మేము మరికొన్ని పుస్తకములనుకూడ ప్రచురించుట మాత్రమే గాక వాటినికూడ రేడియో శ్రోతలకు అందజేయు చుంటిమి. మా ప్రసారములను వినిన వేలకొలది శ్రోతలకు బైబిలు కరస్పాండెన్సు కోర్సుకూడ అందజేయ బడుచున్నది.

రేడియో ప్రసారములవలన అనేక సంగతులు జరుగుచున్నవి. మొదటిగా, ఇప్పటికి సత్యవాణిని విని మూడు లక్షలమందికి పైగా మాకు ఉత్తరములు వ్రాసియున్నారు. వారిలో 3000 మందికి పైగా క్రీస్తు సువార్తకు లోబడియున్నారు. ఇంచుమించు 30 చోట్ల క్రీస్తు సంఘములు స్థాపించబడి యున్నవి. అయితే ఈపనిని మేము ముందుకూడ కొనసాగించ గలిగిన యెడల ఇది మనకు లభించు ఫలితముల ఆరంభము మాత్రమే. రేడియో ప్రసారములను, క్రైస్తవ సాహిత్య

ప్రచురణలను సమన్వయించుచు తద్వారా సత్ఫలితములను సాధించు నిమిత్తము ఈ మాసపత్రికను మేము ఆరంభించుచున్నాము. రేడియో కార్యక్రమములకు సహాయార్థముగా ఈ పత్రిక 'సత్యవాక్కు' యని పిలువబడును.

ఆంధ్రప్రదేశ్ లోని తెలుగువారికి మొట్ట మొదటిసారిగ ఈ మాసపత్రిక ద్వారా పవిత్ర క్రొత్త నిబంధన క్రైస్తవ్యము తెలుగులో అందజేయ బడుచున్నది. చదువరుల కందరికి ఆసక్తి జనకమైన వ్యాసములను ప్రచురించుటకు మేము ప్రయత్నించెదము. సువార్త సేవాభివృద్ధిని గూర్చిన వార్తలు ఇందులో సంతోషముతో మేము ప్రచురించెదము. రేడియో కార్యక్రమములు, ముద్రింపబడిన పుస్తకములు ఇందు ప్రకటింపబడును. తెలుగు క్రైస్తవ సహోదరులు ఈ మాస పత్రికకు తమ వ్యాసములను పంపించెదరని మా విశ్వాసము.

దేవుని వాక్యములో నిర్దిష్టము చేయబడిన పవిత్ర క్రొత్త నిబంధన క్రైస్తవ్య వాణివలె 'సత్యవాక్కు' ప్రజ్వరిల్లునట్లు సంపాదకులు సర్వవిధముల ప్రయత్నించెదరు. మానవకల్పిత డినామినేషనులకు కాదుగాని బైబిలునందగుపడు సంఘమునకు మేము ప్రాతినిధ్యమిచ్చెదము. అన్ని విషయములలోను క్రీస్తు బోధనే బోధింతుముగాని మానవుల బోధనుకాదు. దేవుని ఆజ్ఞలను విశ్వసించి విధేయత చూపు వారందరిలోను ఐక్యతనే సాధించుటకు మేము అపేక్షించెదము గాని మత సంబంధముగా వారిని విభజించుటకు కాదు. బైబిలు ఎక్కడ మాట్లాడునో అక్కడ మేము మాట్లాడుదుము; బైబిలు ఎక్కడ మౌనియై యుండునో అక్కడ మేము మౌనులమై యుందుము. మరియు బైబిలు సంగతులను బైబిలు మార్గముననే చేయ ప్రయత్నింతుము. మతసంబంధ విషయములన్నిటిలోను, మాటలోను, చేతలోనుకూడ అందరు బైబిలు నొద్దకు మరలవలసినదని

నిత్యము మేము విజ్ఞాపన చేయుచుందుము. బైబిలు ఒక్కటి మాత్రమే క్రైస్తవులనుగా మాత్రము చేయునని మా విశ్వాసము.

మీరును మీవలె మా పాఠకులందరును మాతో కలసి దేవుని వాక్యమును పఠించి ధ్యానించెదరని, తద్వారా మనందరము పవిత్రమైన క్రీస్తు సువార్తకు విధేయులగుట ద్వారా ఏకము చేయబడుదుమని మా ప్రార్థనయై యున్నది. మనందరము ఒకే బైబిలును కలిగియుండి, ఒకే ప్రభువునందు విశ్వసించి, ఒకే ఆజ్ఞలకు విధేయులైన యెడల అప్పుడు మనము ఒకే విశ్వాసమును, సంఘమును, ఆరాధనను, కృషిని, నిరీక్షణను కలిగి ఏకమై యుండెదము. ఇదియే మా గమ్యము.

ఈ నూతన కృషిలో మీ సహాయము మాకెంతైనా అవసరమున్నది. దయచేసి ఈ పత్రికను చదివి ఇతరులకు అందజేయండి. ఈ పత్రిక ద్వారా మేలును పొందగల్గునట్టి వారి పేరు, చిరునామాలను మాకు పంపించండి. దీనిలో చందాదారులుగ చేరి ఈ పత్రిక ముద్రణలో మీరు సహాయపడవచ్చును. కనీసము పోస్టేజి ఖర్చులకైనను మీరు సహాయపడ గోర్తాము.

జె. సి. బెయిలీ, చార్లెస్ స్కాట్ మొదలగు విదేశీ సహోదరుల కృషినిబట్టియు, ఈ ప్రాంతములో యున్న అనేక బోధకులు, ఉపదేశకులు మరియు క్రైస్తవుల కృషినిబట్టియు ఆంధ్రప్రదేశ్ లో క్రీస్తు సంఘము అప్పుడే ప్రఖ్యాతి గాంచి యున్నది. ఈ సహోదరుల కృషికి తోడుగా రేడియో ప్రసారములను, పుస్తక ప్రచురణలను, ఈ మాస పత్రికను కలుపగా క్రీస్తు సువార్త మరింతకు ముందెన్నడు వ్యాప్తి జెందని రీతిగా ఈ దేశములో వ్యాప్తి జెందును. అందునిమిత్తమై మేము చేయు ప్రయత్నములను దేవుడు దీవించును గాక.

ఈ కొద్ది మాటలతో మిమ్మును 'సత్యవాక్కు' అను మాస పత్రికకు పరిచయము చేయుచున్నాము. ప్రతినెల మిమ్మును దర్శించి

సత్యమున కీయబడవలసిన స్వరమును దానికి ఇచ్చుటకు నేము ఆశతో ఎదురు చూచుచుందుము. చివరిగా దేవుని వాక్యమును గూర్చి యేసు చెప్పిన మాటలను జ్ఞాపకము తెచ్చుకొందము : "సత్యమునందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము". మరియు "మీరు సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్ము్మను స్వతంత్రులనుగా చేయును" (యోహాను 17:17; 8:32).

## జా షు వా గూ టం

ఆంధ్రప్రదేశ్ లోను, భారతదేశ మంతటనుకూడ జాషువా గూటంగారి పేరును వేలకొలది ప్రజలు బాగుగా ఎరిగియే యున్నారు. Bro. గూటంగారు చేయుచున్న రేడియో ప్రసారములను బట్టియు, వారు వ్రాయుచు ప్రచురించుచున్న పుస్తకములను బట్టియు, చేయుచున్న సువార్తికుని పనిని బట్టియు మరియు కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్‌కు ఒసగుచున్న నాయకత్వమును, బోధనా పద్ధతులను బట్టియు ఆయన ప్రఖ్యాతి గాంచిన వారైరి. ఆయనకున్న తలాంతులు ఆసక్తి అర్హతలను బట్టి 'సత్యవాక్కు' మాసపత్రికకు ఆయనను మేనేజింగ్ ఎడిటర్ & పబ్లిషర్‌గా సహజముగా ఎంచుకొనుట జరిగినది. అందువలన నేను అత్యానందముతో ఈ ప్రకటనను చేయుచు ఈ మంచి పని విషయములో ఆయనను మీ కప్పగించుచున్నాను. ఈ హోదాలో ఆయనతో కలసి కృషి సల్పుటకు ఎదురుచూచుటయే గాక ఈ నూతన మాసపత్రికకు ఆయన నాయకత్వము వహించుటలో గొప్ప ఫలితములను ఆపేక్షించుచున్నాను.

—ఎడిటర్

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.